# ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి




సమావేశాల్లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నిరంజన్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్,అక్టోబర్ 31: బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ అన్నారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామశాఖ కమిటీల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను గడపగడపకూ వివరించాలన్నారు. ఇందుకోసం ప్రతి కార్యకర్త నడుంబిగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, చిన్నం బాలరాజు, బచ్చ రామకృష్ణా, దొడ్డి లింగస్వామి, పిట్టల శంకరయ్య, పాక రమేశ్ యాదవ్, బత్తుల సింహాచలం, రిక్కల బాలకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కూసుకుంట్ల గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన బూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను వివరించాలన్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని కూడా గుర్తు చేయాలన్నారు. కార్యక్రమంలో కొరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, బండమీద మల్లేశం, ఊడుగు మల్లేశం గౌడ్, గుండెబోయిన వెంకటేశం యాదవ్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఊడుగు రమేశ్ గౌడ్, హరీశ్, కానుగుల వెంకటయ్య, కట్కూరి కిరణ్, తడక అమర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ఇంటింటికీ తీసుకెళ్లాలి : జడ్పీటీసీ సురేందర్‌రెడ్డి

మర్రిగూడ,అక్టోబర్ 31 : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు జిల్లా ఫైనాన్స్ కమిటీ సభ్యుడు, జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి కోరారు. మండలకేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సూచన మేరకు మండలాధ్యక్షుడి ద్వారా గ్రామశాఖ అధ్యక్షులకు కేసీఆర్ భరోసా మ్యానిఫెస్టో కాపీలతో పాటు ఎన్నికల ప్రచార సామాగ్రిని అందజేసినట్లు వెల్లడించారు. స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులతో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారంలో పాల్గొనాలని సూచించారు. గ్రామంలోని ప్రతి గడపకు తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు ఈ ఎన్నికల్లో మునుగోడులో గులాబీ జెండా ఎగరాల్సిన అవశ్యకత చాలా ఉందన్నారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అసమర్థత కారణంగా ఆయన నాలుగేండ్ల కాలంలో పదేండ్ల వెనుకబాటుకు గురైందన్నారు. నియోజకవర్గంలోని శివన్నగూడెం, లక్ష్మణాపురం ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రాజెక్టులు పూర్తి కావాలంటే అటు రాష్ట్రంలో ఇటు మునుగోడులో గులాబీ జెండా ఎగురాల్సిన అవసరం ఉందన్నారు.

# లక్ష్మీనరసింహుడికి వైభవంగా నిత్యారాధనలు



యాదగిరిగుట్ట ఆలయ మాఢవీధుల్లో స్వామి, అమ్మవార్ల జోడు సేవోత్సవం

యాదగిరిగుట్ట, అక్టోబర్ 31 : యాదగిరిగుట్ట ప్రధానాలయంలో లక్ష్మీనరసింహ స్వామికి నిత్యారాధనలు వైభవంగా సాగాయి. మంగళవారం తెల్లవారుజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపిన అర్చకులు తిరువారాధన నిర్వహించి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. పాతగుట్ట ఆలయంలో ఆర్జిత పూజలను కనులపండవగా నిర్వహించారు. స్వామివారికి సుదర్శన నారసింహ హోమం ఘనంగా జరిపారు. సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ హోమం చేశారు. స్వామి, అమ్మవార్లను పట్టువస్త్రాలతో అలంకరించి గజవాహన సేవ నిర్వహించారు. వెలుపలి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి నిత్య తిరుకల్యాణోత్సవం జరిపారు. కల్యాణోత్సవంలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు నిరాటంకంగా సాగాయి. స్వామివారిని సుమారు 8 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకుని స్వామివారి ఖజానాకు రూ. రూ. 13,78,749 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ ఎన్. గీత, అనువంశికధర్మకర్త బి.నరసింహమూర్తి తెలిపారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులకు దిక్సూచిగా ఉండాలి

- మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్



జైకేసారంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

చౌటుప్పల్‌రూరల్, అక్టోబర్ 31 : ఉపాధ్యాయులు విద్యార్థులకు దిక్సూచిగా ఉండాలని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. మండలంలోని జైకేసారం గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూనూ రు మల్లేశం పదవీ విరమణ కార్యక్రమంలో మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మల్లేశం తన జీవితకాలంలో క్రమశిక్షణతో తన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఆయన నిరంతరం పనిచేశారని అన్నారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు జాలిగారాం మోహన్‌రావు, మంద సోమరాజు, మోటె సత్తయ్య, వర్కాల కిశోర్, రేగట్టె రాజిరెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య భద్రతను పెంచాలి

చిట్యాల, అక్టోబర్ 31 : నకిరేకల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిరుమర్తి లింగయ్యకు భద్రతను పెంచాలని బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు తుమ్మల నాగరాజు రెడ్డి మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి జరిగిన నేపథ్యంలో నకిరేకల్ నియోజకవర్గంలో కూడ విపక్ష పార్టీల నాయకులు అధికార పార్టీ అభ్యర్థి దాడులకు పాల్పడే అవకాశం ఉన్నందున వెంటనే భద్రతను పెంచాలని ఆయన ఎన్నికల అధికారులు, పోలీస్ శాఖను కోరారు.

## కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవడం తథ్యం

- బీఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్ గౌడ్

గట్టుప్పల్, అక్టోబర్ 31 : బీఆర్ఎస్ గెలుపుతో కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం తథ్యమని బీఆర్ఎస్ నాయకుడు బొడిగె వెంకటేశ్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు సమగ్ర అభివృద్ధి చెందాయన్నారు. గట్టుప్పల్‌ను మండలంగా ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి జరిగిందన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజల మద్దతుతో మూడోసారి అధికారంలేకి వచ్చాక మరెన్నో అద్భుతాలు, అభివృద్ధి పనులు కొనసాగుతాయన్నారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు.

## రేపు గ్రహణ మొర్రి వైద్య పరీక్షలు : డీఈఓ

రామగిరి, అక్టోబర్ 31 : నల్లగొండ జిల్లాలోని 6 నుంచి 50 ఏండ్ల వయస్సు ఉన్న వారికి ఉచిత గ్రహణ మొర్రి (పెదవి చీలిక, అంగిలి చీలిక) వైద్య పరీక్షలను గురువారం నిర్వహిస్తున్నట్లు డీఈఓ భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. బసవతారకం స్మైల్ ట్రైన్ సెంటర్-బసవతారకం ఇండో అమెరికాన్ కాన్సర్ హాస్పిటల్ , విద్యాశాఖ సమగ్ర శిక్ష డాక్టర్ ముకుందారెడ్డి ఆధ్వర్యంలో ఈ చికిత్స చేస్తారని పేర్కొన్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నల్లగొండ డైట్ కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించే పరీక్షలకు అర్హులైన వారు హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# టీఆర్టీకి ఉమ్మడి జిల్లాలో 19,836 దరఖాస్తులు

రామగిరి, అక్టోబర్ 31: ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సర్కార్ విడుదల చేసిన టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ) డీఎస్సీకి నోటిఫికేషన్‌కు దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వివిధ కేటగిరిలో 503 పోస్టులు ఖాళీగా ఉండగా 19,836 దరఖాస్తులు వచ్చినట్లు విద్యాశాఖాధికారులు వెల్లడించారు. ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం సబ్జెక్టులో అభ్యర్థుల మధ్య తీవ్రమైన పోటీ ఉంది.

వివిధ కేటగిరిలో పోస్టులు , దరఖాస్తుల వివరాలు..

- నల్లగొండజిల్లాలో 219 పోస్టులకు 9చ041 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 102 ఎస్‌జీటీ పోస్టులకు 2,293 మంది దరఖాస్తు చేయగా, ఎస్‌ఏ జీవశాస్త్రంలో 19 ఖాళీలకు 1,827మంది దరఖాస్తు చేశారు.
- సూర్యాపేట జిల్లాలో 185 పోస్టులకు 8,446 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 78 ఎస్‌జీటీ పోస్టులకు 2,349మంది, ఎస్‌ఏ జీవశాస్త్రంలో 15 ఖాళీలకు 1,361మంది దరఖాస్తులు చేశారు.
- యాదాద్రి భువనగిరి జిల్లాలో 099 పోస్టులకు 2,349 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 39 ఎస్‌జీటీ పోస్టులకు 552 దరఖాస్తులురాగా ఎస్‌ఏ జీవశాస్త్రంలో 3 పోస్టులకు 410 దరఖాస్తులు వచ్చాయి.

## ఆర్థిక సాయం

నాంపల్లి, అక్టోబర్ 31 : మండలంలోని రాందాస్ తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సపావత్ బిచ్చ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. రైతు బంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి రూ.10వేలు పంపించగా బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు సపావత్ సర్దార్ నాయక్ ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు.

- నకిరేకల్ : మండలం పాలెం గ్రామానికి చెందిన కల్లెపల్లి నర్సింహ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆయన కుటుంబానికి అందజేసిన రూ. 10 వేలు గ్రామ సర్పంచ్ ఏకుల కవితావిజయ్ మంగళవారం నర్సింహ కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన కల్లెపల్లి వెంకన్న ఆపరేషన్ చేయించుకోవడంతో ఆయనకు రూ. 5 వేలు అందజేశారు.
- తిప్పర్తి: మండలంలోని కాశీవారిగూడెం గ్రామానికి చెందిన ఖాదర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జీడిపల్లి వెంకట్‌రెడ్డి మంగళవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన షేక్ సయ్యద్ అనారోగ్యానికి గురి కావడంతో రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, లొడంగి గోవర్ధన్ పాల్గొన్నారు.



నకిరేకల్ : పాలెంలో వెంకన్నకు ఆర్థిక సాయం అందిస్తున్న అందజేస్తున్న సర్పంచ్ కవితావిజయ్

## పూజల పేరుతో 30 తులాల ఆభరణాలు చోరీ

- నిందితులు రిమాండ్

చౌటుప్పల్ రూరల్, అక్టోబర్ 31 : ఇంట్లో దోషం ఉందని పూజలు చేయాలని నమ్మించి ఇంటి యజమానిని నమ్మించి 30 తులాల బంగారం కాజేశారు. ఘటన చౌటుప్పల మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. చౌటుప్పల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామానికీ చెందిన కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి గ్రామంలో ఇంటిని నిర్మించుకున్నాడు. గృహప్రవేశం విషయమై హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్‌కు చెందిన పరశురాం రామచైతన్య స్వామిని సంప్రదించాడు. దాంతో ఆయన ఇంటిని పరిశీలించి మీ ఇంటిలో దోషం ఉంది, మీకు నరదిష్టి ఉందని,అందుకు పరిహారంగా పూజలు చేయాలని చెప్పి నమ్మించాడు. నెలరోజులుగా రామచైతన్య స్వామితో పాటు ఆంధ్రప్రదేశ్ ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన పోలుబోయిన వెంకటనాగేశ్వర్‌రావుతో కలిసి పూజలు చేశారు.

పూజల సందర్భంగా సెప్టెంబర్ 26న ఇంటిలో ఉన్న బంగారు ఆభరణాలు రాగి చెంబులో వేసి మీరు బయటికి వెళ్లాలని నిందితుడు పరశురాం రామచైతన్యస్వామి కొరడంతో అందరూ కుటుంబ సభ్యులు బయటకు వెళ్లి వచ్చారు. అనంతరం ఆభరణాలు కాజేసి రాగి వస్తువులు చెంబులో పెట్టి పూజ పూర్తయ్యిందని నెల రోజుల వరకు ఆ రాగి చెంబును కదిలించకూడదని నమ్మించాడు. అనంతరం నిందితులు టీఎస్ 02ఈఎక్స్ 0005 నంబరు కారులో వెళ్లిపోయారు. నెల రోజుల తరువాత బాధితులు చెంబు చూడగా మోసపోయినట్లు గ్రహించారు. మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు రు. కేసు నమోదు చేసుకుని నిందితులను రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.